## జాబ్ మేళా విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు :సర్పంచ్ దున్నా శ్రీనివాస్



కోదాడ - సెప్టెంబర్ 20 (సత్యా నిష్ట) ఈ నెల 19 న కోదాడ లో సి.సి.రెడ్డి కాన్వెంట్ పాఠశాలలో నిర్వహించిన జాబ్ మేళా ను విజయ వంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత లు తెలుపు తున్నట్లు నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రం లో పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సౌజన్యం తో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జాబ్ మేళాను పూర్తి స్థాయిలో విజయ వంతం చేసిన వివిధ స్థాయిలో ఉన్న ప్రజా ప్రతినిధులకు, అన్ని డిపార్ట్ మెంట్ ల ఉద్యోగ బాధ్యుల కు,వివిధ రకాల కమిటీ బాధ్యుల కు, ఉత్సాహంగా పాల్గొన్న నిరుద్యోగ యువతి యువకుల కు,వివిధ స్థాయిలో ఉన్న పార్టీ ప్రతి నిధులకు,మాజీ ప్రజా ప్రతి నిధులకు,పాత్రికేయ సోదరుల కు హాజరైన వివిధ కంపెనీల ప్రతి నిధులకు, అందరికీ హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంతా నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ధ్యేయంగా జాబ్ మేళా ఏర్పాటు చేసి సుమారు 5675 మంది నిరుద్యోగులకు రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు అంద జేయుటకు బాధ్యులైన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావత్ రెడ్డి లకు కోదాడ నియోజకవర్గం ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలిపారు.

## జాతి జనగణన లో ఓబీసీ కాలమ్ ను చేర్చాలి

- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**
- **జంతువులకు లెక్కలు ఉంటాయి కానీ ఓబీసీలకు లెక్కలు వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిని ప్రశ్నించిన లింగం గౌడ్**



హైదరాబాద్ -సెప్టెంబర్ 20( సత్యనిష్ట)

ఓబీసీల జనాభా ఎంత ఉందో తెలితేనే వారికి విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో దక్కవలసిన వాటా ఎంతో తేలుతుందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జాతి జనగణలో ఓబీసీ కాలమును చేర్చాలని కోరుతూ ఈరోజు హైదరాబాదులోని టూరిజం హరిత ప్లాజాలో జరిగిన జాతీయ ఓబీసీ ప్రతినిధుల సభలో లింగం గౌడ్ మాట్లాడారు. ఒక ప్రధాని బీసీ గా ఉన్న బీసీలకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం జంతువులను లెక్కిస్తుంది గాని జనాభాలో సగభాగమైనటువంటి ఓబీసీలను లెక్కిస్తానికి మాత్రం ఎందుకు భయపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. ఓబీసీల లెక్కలు తేల్చుకుంటే కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామన్నారు.

## కొత్తపేటలో 'ఫోర్‌సైట్ కౌన్సెలింగ్ సెంటర్' ఘనంగా ప్రారంభం

- **మానసిక ఆరోగ్యం, కౌన్సెలింగ్ పై అవగాహన పెంచడమే లక్ష్యం**
- **హాజరైన ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ డి. శివ రామకృష్ణ**






నల్గొండ-సెప్టెంబర్ 20 ( సత్య నిష్ట)

ఆధునిక సమాజంలో శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక ఆరోగ్యం ఎంతో కీలకమని, సమస్యలను ముందే గుర్తించి నివారించే (ప్రివెంటివ్) దిశగా కౌన్సెలింగ్ సేవలు విస్తృతం కావాల్సిన అవసరం ఉందని,ప్రముఖ మానసిక వైద్య నిపుణులు అభిప్రాయపడ్డారు. నగరం లోని కొత్తపేట,గ్రీన్‌హిల్స్ కాలనీ రోడ్ నంబర్ 3 లో గల పారామిత విమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ వెనుక భాగంలో,(బీహెచ్ఐ వద్ద) నూతనంగా ఏర్పాటు చేసిన 'ఫోర్‌సైట్ కౌన్సెలింగ్ సెంటర్' ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్ర మానికి నల్గొండ సమీక్ష న్యూరో సైకియాట్రీ హాస్పిటల్ ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ డి.శివ రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజర య్యారు. విశిష్ట అతిథులుగా ప్రముఖ క్లినిక ల్ సైకాలజిస్ట్ డాక్టర్ శిల్పా పన్నాల్, సైకి యాట్రిస్ట్ డాక్టర్ మహేంద్ర శేఖర్ తదితరు లు పాల్గొన్నారు. ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ డి.శివ రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో చెడు ఆలోచనలు, రుగ్మతలను తొలగించి ప్రజలను సరైన మార్గంలో నడిపించడంలో సైకియాట్రీ, కౌన్సెలింగ్ కీలక పాత్ర పోషిస్తాయి.. సాధారణంగా మద్యపానం, మత్తు పదార్థాల అలవాటును చాలా మంది కేవలం ఒక అలవాటుగానే చూస్తారు తప్ప,అదొక మానసిక జబ్బు అని,దానికి శాస్త్రీయమైన వైద్యం, కౌన్సెలింగ్ అవసరమని గుర్తించరు. సమాజానికి మేలు చేయాలనే ప్యాషన్‌తో ఫోర్‌సైట్ టీమ్ ఈ సెంటర్‌ను ప్రారంభించడం అభినందనీయం అన్నారు. వీరి ఆలోచనలు భవిష్యత్తులో మరి ంత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కా ర్యక్రమంలో నిర్వాహకులు శివ, ఉదయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మాధారం గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో ఓట్ల లెక్కింపులో తేడాలు

- **ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలి**
- **బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పిండి భాగ్యమ్మ--పాపిరె డ్డి**



నల్లగొండ-సెప్టెంబర్ 20( సత్య నిష్ఠ)

నల్గొండ జిల్లా కనగల్ మండలం చిన్న మాధారం గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో ఓట్ల లెక్కింపులో జరిగిన తేడాలపై బీజేపీ బలపరి చిన సర్పంచ్ అభ్యర్థి పిండి భాగ్యమ్మ-- పాపిరెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై ఎన్నికల సంఘం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలింగ్ రోజున మొత్తం 1,401 ఓట్లు పోలయ్యాయని, అందులో 16 పోస్టల్ బ్యాలెట్లు ఉన్నాయని తెలిపారు. అయితే కోర్టు ఆదేశాల మేరకు నిర్వహించిన రీకౌంటింగ్‌లో మొత్తం ఓట్లు 1,409గా చూపించారని పేర్కొన్నారు. అందులో పోస్టల్ బ్యాలెట్లు 7గా చూపించినప్పటికీ, వాస్తవ లెక్కింపులో 6 పోస్టల్ బ్యాలెట్లను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారని తెలిపారు. పోలింగ్ రోజుతో పోలిస్తే రీకౌంటింగ్‌లో అదనంగా 8 ఓట్లు ఎలా వచ్చాయో, అలాగే ఒక పోస్టల్ బ్యాలెట్ ఎక్కడికి వెళ్లిందో ఎన్ని కల సంఘం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.దప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి ప్రతీక అని, ఓటు పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. ఓట్ల లెక్కింపులో చోటుచేసుకున్న ప్రతి తేడాపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను ప్రజల కు వెల్లడించాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసి, గ్రామ అభివృద్ధిని ముందు కు తీసుకెళ్లాలంటే స్వచ్ఛమైన, పారదర్శక మైన ఎన్నికలు జరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల తీర్పును గౌరవించడం ద్వారా మాత్రమే నిజమైన గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుం దని పేర్కొన్నారు. ఈ కేసులో కోర్టు తుది తీర్పు 06-10-2026న వెలువ డనుందని తెలిపారు. న్యాయం గెలుస్తుందని, నిజాయితీ, పారదర్శకత, బాధ్యతతో కూడిన ప్రజాస్వామ్యమే తమ లక్ష్యమని పిండి భాగ్యమ్మ--పాపిరెడ్డి పేర్కొన్నారు.

## తొరగల్లు గ్రామ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

- **గ్రామ సర్పంచ్ ఎమ్మెల్యే లింగయ్య**



నల్లగొండ-- సెప్టెంబర్ 20( సత్యనిష్ట)

తొరగాల్లు గ్రామ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతున్నాను అని గ్రామ సర్పంచ్ పేమ్మేళ్ల లింగయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామం నల్గొండ జిల్లా నల్గొండ మండలంలో ఉందని అన్నారు . గ్రామంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసిన చోట అన్ని రకాల మౌలిక వసతులు కల్పించినామని అన్నారు .ప్రజలందరూ వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్కు దూరంగా ఉండి చేసుకోవాలన్నారు.

# ఉపాధిహామీ కూలీలకు కూలి డబ్బులు చెల్లించడంలో జాప్యమెందుకు

- **ఉపాధి పని చేసిన కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించాలి**
- **పెరిగిన ధరలకు... అనుగుణంగా కూలి పెంచాలి..**
- **ఉపాధి హామీ పనుల పరిశీలనలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ రమణి డిమాండ్**



విఆర్ పురం-సత్య నిష్ఠ

ఉపాధి పని చేసి రోజులు గడుస్తున్నా కూలి డబ్బులు ఖాతాల్లో జమ కాకపోవడంతో ఉపాధి హామీ కూలీలు కుటుంబ పోషణకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కూలీల శ్రమను నిర్లక్ష్యం చేయకుండా పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని, పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉపాధి కూలి రేటును పెంచాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ రమణి డిమాండ్ చేశారు విఆర్.పురం మండలంలోని చిన్న మట్ట పల్లి సున్నవారిగూడెం కన్నాయిగూడెం గ్రామాల్లో పర్యటించి ఉపాధి హామీ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు .ఉపాధి హామీ పథకం కింద పనులు చేసినప్పటికీ ఇప్పటివరకు తమ ఖాతాల్లో కూలి డబ్బులు జమ కాలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు సకాలంలో అందకపోవడంతో కుటుంబ అవసరాలు తీర్చుకోవడానికి అప్పులు చేయాల్సి వస్తోందని, రోజువారీ జీవనం గడపడం భారంగా మారిందని కూలీ లు తెలిపారు. ఈ సందర్భంగా సిహెచ్ రమణి జిల్లా కార్యదర్శి ఐ పద్మ మాట్లాడుతూ.. కూలీలతో పని చేయించుకుని వేతనాలు చెల్లించడంలో జాప్యం చేయడం అన్యాయమని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, కుటుంబ ఖర్చులకు అనుగుణంగా ప్రస్తుత ఉపాధి కూలి రేటు సరిపోవడం లేదని పేర్కొన్నారు. కూలీల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వేతనాలను పెంచడంతోపాటు, పని పూర్తయిన వెంటనే ఎలాంటి జాప్యం లేకుండా కూలి డబ్బులు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా పెండింగ్ వేతనాలపై తక్షణమే దృష్టి సారించాలని, కూలీలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సున్నం పార్వతి రమాదేవి సున్నం భద్రమ్మ రేవు లక్ష్మి కారం శాంత లక్ష్మి ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు

## మహిళా హక్కుల సాధనకు ఐద్వా పోరుబాట



- **మహిళలకు 34% రిజర్వేషన్లు కల్పించాలి**
- **ఏటీఎం దోపిడీ, డ్వాక్రా రుణాల స్కీమ్‌లపై సమరభేరి**
- **ఐద్వా రాష్ట్ర నాయకురాలు సిహెచ్.రమణి**

విఆర్ పురం-సత్యనిష్ఠ

పోలవరం జిల్లా మహిళలపై రోజురోజుకూ పెరుగుతున్న దాడులు, అత్యాచారాలను అరికట్టడంతో పాటు చట్టసభల్లో మహిళలకు 34 శాతం రిజర్వేషన్లు వెంటనే అమల్లోకి తీసుకురావాలని ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ ఐద్వ రాష్ట్ర నాయకురాలు సిహెచ్. రమణి డిమాండ్ చేశారు.ఆదివారం మండలం లోని రేకపల్లి జంక్షన్ నుండి ఎస్బిఐ బ్యాంక్ వరకు ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు భారీ ప్రదర్శనగా వెళ్లారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్‌ను కలసి డ్వాక్రా సంఘాల పొదుపు రుణాలు పూర్తిగా మాఫీ చేయాలని, బయటి ఏటీఎం కేంద్రాల్లో జరుగుతున్న నిలువు దోపిడీని అరికట్టాలని వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన మేనేజర్, ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండల పరిషత్ అధ్యక్షురాలు ఎంపీపీకారం లక్ష్మి అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, రిజర్వేషన్లపై కాలయాపన చేయకుండా చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం ఐద్వా నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు, జిల్లా కమిటీ సభ్యురాలు పార్వతి, మండల కార్యదర్శి రమాదేవి, మండల నాయకులు దారమ్మ, పులి భద్రమ్మ, మాజీ సర్పంచ్ గొర్రె శ్రీదేవి, అచ్చమ్మ, వీరమ్మ మరియు పెద్ద సంఖ్యలో మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 ఆధ్వర్యంలో ఇంజనీర్లకు సన్మానం




**నల్లగొండ - సెప్టెంబర్ 20 (సత్య నిష్ఠ)**

లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఇ ఆధ్వర్యంలో లయన్స్ భవన్ నల్లగొండ లో ఉత్తమ ఉపాధ్యాయులు, ఉత్తమ ఇంజనీర్లకు సన్మాన కార్యక్రమం, డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ కె.వి ప్రసాద్ పి యం జె ఎఫ్, లయన్ సతీష్ కుమార్ కోడె డిస్ట్రిక్ట్ గవర్నర్ 1, పీఎంజేఎఫ్ మరియు లయన్ సభ్యుల చేతుల మీదుగా సన్మానింపబడిన వారు, ఎం. నరసింహారావు డిఇఇ, ఆర్ అండ్ బి, క్యూ సి నల్గొండ, ఎం. దినేష్ రెడ్డి , ఏఇఇ ఆర్ అండ్ బి నల్గొండ, ఎం. డి, మహమూద్ గారు ఏఇఇ, క్యూ సి నల్లగొండ, కర్నే ఆనంద్ కుమార్ డిఇఇ, పి ఆర్, నల్లగొండ, లయన్ సురేష్ , కందుకూరి రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ మిషన్ భగీరథ, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అలుగుబెల్లి ఉమా రాణి తదితరులు పాల్గొన్నారు.